Andhra Pradesh State Road Transport Corporation
**Mechanical Engineering Department**
Office of the VC & MD, Bus Bhavan, Hyderabad – 624.

No: OP2/296(1)/2008-MED

**CIRCULAR No: 18/2008-MED, Dt.29-07-2008**

Subject: భద్రత (Safety) - గ్యారేజీలలో మరియు వర్కుషాపులందు పనిచేస్తున్నప్పుడు సూపర్వైజర్లు మరియు కార్మికులు తీసికొనవలసిన కనీస భద్రతావసరాలు - గురించి.

Ref : 1. Circular No.48/91-MED, Dt.27-11-1991
2. Circular No.55/91-MED, Dt.16-12-1991
3. Circular No.24/92-MED, Dt. 27-05-1992
4. Circular No. 19/1993-MED, Dt.30-04-1993

23-07-2008 నాడు దిల్ సుఖ్ నగర్ డిపోలో ఒక Metro Deluxe బస్సు బాడీకి సంబంధించిన మరమ్మత్తులు నిర్వహిస్తున్న సమయములో అగ్ని ప్రమాదము సంభవించి రెండు బస్సులు పూర్తిగానూ, మరొక్క బస్సు పాక్షికంగానూ కాలిపోవడము జరిగింది. Arc Welding తో పనిచేసే సమయములో తీసికోవలసిన కనీస భద్రతానియమాలు పాటించనందువలన ఈ ఘోర అగ్నిప్రమాదము సంభవించినట్లు ప్రాథమికంగా నిర్ధారించడము జరిగింది. మానవ తప్పిదము వలన సంభవించిన ఈ ప్రమాదములో భారీగా ఆస్తి నష్టము కలిగినప్పటికీ, అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణహాని జరుగకపోవటము కొంత ఊరట కలిగించే విషయము.

గ్యారేజీలలో మరియు వర్కుషాపులలో నిర్వహించే దైనందిన కార్యక్రమాలలో కార్మికులు మరియు సూపర్వైజర్లు తీసుకోవలసిన పలు భద్రతాపరమైన జాగ్రత్తలగురించి పైన సూచించిన సర్క్యులర్ల ద్వారా గతంలో వివరంగా తెలియజేయడం జరిగింది.

అయినప్పటికీ, అక్కడక్కడా సంభవిస్తున్న ఇలాంటి ప్రమాదాలు మన గ్యారేజీలలో, వర్కుషాపుల్లో నెలకొని వున్న భద్రతాపరమైన వైఫల్యాలను బయటపెడుతున్నాయి. సర్క్యులర్ల ద్వారా సూచించిన అంశాలను పాటించడములో నిర్లక్ష్యము వహించడమే ఇటువంటి ప్రమాదాలు జరుగడానికి గల ప్రధానమైన కారణంగా చెప్పుకోవచ్చు.

దిల్ సుఖ్ నగర్ డిపోలో జరిగిన భారీ అగ్ని ప్రమాదమును దృష్టిలో ఉంచుకొని ఇటువంటి ప్రమాదాలను నివారించేందుకు తీసికొనవలసిన జాగ్రత్తల గురించి మరొక్క సారి ఈ క్రింది ఆదేశాలను జారీచేయడమైనది.


➢ అత్యంత మండే గుణమున్న (highly flammable) డీజలు, లూబ్రికెంట్లు, టైర్లు, ట్యూబులు, సీట్లకుపయోగించే కుషన్లు, ప్లైవుడ్, ఇతర రబ్బరు మెటీరియల్సు గ్యారేజీల్లో అధికంగా నిల్వ చేయడము వలన మన గ్యారేజీలు అగ్ని ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారమున్న ప్రదేశాలు. ఈ విషయాన్ని డిపోల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని తమ తమ విధులు నిర్వర్తించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

➢ బస్సులకు మరమ్మత్తులు నిర్వహించే సమయంలో అగ్ని ప్రమాదము సంభవించేందుకు గల ప్రధానమైన కారణములు 1) Arc Welding/ Gas Welding, 2) Electrical Short-Circuit (AC & DC), 3) Cigarette/ Beedi smoking.

## Arc Welding/ Gas Welding చేసేటప్పుడు తీసికొనవలసిన జాగ్రత్తలు :

పై మూడు కారణాలలో, ఎక్కువ శాతము ప్రమాదాలు Arc Welding/ Gas Welding వలననే జరుగుతున్నాయి. వెల్డింగ్ మరియు కటింగ్ చేసే సమయములో తీసికొనవలసిన జాగ్రత్తల గురించి ఈ క్రింద వివరించడమైనది.

- Arc Welding/ Gas Welding నుపయోగించి వెల్డింగ్ మరియు కటింగ్ చేయడమనేది మన డిపోలలో మరియు వర్కుషాపుల్లో జరిగే దైనందిన కార్యక్రమాలలో అత్యంత ప్రధానమైనవి.
- 240 volts, AC Transformer type Welding Machine మనం అన్ని డిపోలలో వెల్డింగ్/కట్టింగ్ కొరకు వాడే సాధనం. దీనిని సక్రమముగా Install చేసి, సరైన జాగ్రత్తలు పాటించినట్లయితే, ఇది పూర్తిగా ప్రమాదరహితమైనది. ముఖ్యంగా, Welding Machine యొక్క గరిష్ట లోడ్, నిర్ధారిత వోల్టేజీ, సరైన ఎర్తింగ్, ఖచ్చితమైన రేటింగ్ కల Fuse wire or Circuit Breaker, రేటెడ్ ఎలక్ట్రికల్ కేబుల్స్ అమర్చడము, తదితర అంశాలను పరిగణలోనికి తీసికొని సరైన పద్ధతిలో Welding Machine ను Install చేసినట్లైతే ఎటువంటి ప్రమాదము జరగటానికి ఆస్కారము లేదు. లేనియెడల ఎలక్ట్రికల్ షాక్ కొట్టడము, షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగటము వంటి ప్రమాదాలు జరుగవచ్చు.



- Arc Welding Machine రమారమి 5500 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతను వెలువరించే సామర్థ్యాన్ని కలిగి వుంటుంది. కాబట్టి వెల్డింగ్ చేసే సమయంలో పరిసరాలు పూర్తిగా fire safe గా ఉండాలి. మండే స్వభావము గల పదార్థాలు గాని వస్తువులు గాని వెల్డింగ్ వర్కుకు సమీపంలో లేకుండ జాగ్రత్త వహించాలి. కొన్ని సందర్భాలలో, వెల్డింగ్/ కటింగ్ చేయునప్పుడు వెల్డరుకు తెలియకుండ మంటలు చెలరేగవచ్చు. అటువంటి సందర్భాలలో పని పూర్తయ్యేంతవరకు, ప్రమాదాలు జరగకుండ గమనిస్తూ ఉండేందుకు ఇతరుల సహాయాన్ని తీసికోవాలి.

- మండే స్వభావమున్న పదార్థాలకు (Flammable materials) సమీపంలో ఆర్క్ వెల్డింగ్ చేయవలసి వచ్చినప్పుడు, వెల్డంగ్ వలన వెలువడే వేడి, అగ్గిరవ్వలు, వెల్డ్ స్లాగ్, కాలుతున్న ఎలక్ట్రోడ్ ముక్కలు మొదలైనవి వాటిపైన పడకుండ తగిన గార్డ్స్ ను ఉపయోగించాలి. ఉదాహరణకు, బస్సులోపలి భాగంలో వెల్డింగ్ చేసేటప్పుడు, సులభంగా మండే గుణమున్న సీట్ కుషన్, ప్లై వుడ్, సీట్ ఫాబ్రిక్, ప్లాస్టిక్/ అక్రిలిక్ షీట్లు తదితర భాగాలకు తగిన ప్రొటెక్షన్ ఉండేలా చూసుకోవాలి. ఆస్ బెస్టాస్ గుడ్డను గాని, నీటితో తడిపిన గోనెపట్టలను గాని లేదా పలుచని షీట్ మెటల్ తో గాని వాటిని పూర్తిగా కప్పివుంచాలి.

- వాహనముయొక్క side panels, Roof, Ceiling మొదలగు వాటిని cutting లేదా welding చేసేటప్పుడు, వాటికి రెండవవైపు ఏవైనా మండే స్వభావమున్న వస్తువులున్నదీ లేనిదీ క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే పనిని మొదలు పెట్టాలి.

- సీట్ ఫ్రేములు, ఫ్లోరింగ్ మొదలైన వాటిపై cutting లేదా welding చేసేటప్పుడు ఫ్లోరింగ్ అడుగునగల డీజలు పైపులు, రబ్బరు హొసులు తదితర భాగాలపై sparks and molten metal పడి వాహనము అగ్ని ప్రమాదానికి గురయ్యే ఆస్కారముంది. కాబట్టి వాటిని ముందుగానే గమనించి తగిన Fire Protection కల్పించాలి. ముఖ్యంగా, షెడ్యూలు-4 లో డీజలు ట్యాంకును డ్రెయిన్ చేసినప్పుడు, తీసిన డీజలును సురక్షితమైన ప్రదేశంలో పూర్తిగా కవర్ చేసి ఉంచాలి.

- డీజలు, కిరసనాయిలు, తిన్నర్ తదితర Flammable liquids ను ఎప్పుడూ ఓపన్ డబ్బాలలో వాహనంలోపల గాని, వాహనము క్రిందగాని ఉంచకూడదు. ముఖ్యంగా, Welding/Cutting జరిగే ప్రదేశానికి సమీపంలో లేకుండ జాగ్రత్త వహించాలి.

- డీజలు/ కిరోసిన్ తో తడిసిన కాటన్ వేస్టు, క్లీనింగ్ క్లాత్, స్పాంజి మొదలైనవి అగ్నిప్రమాదాలు సంభవించేందుకు ప్రధాన కారకాలు. వీటిని ఎక్కడపడితే అక్కడ వేయకుండ, ఎప్పటికప్పుడు పరిసరాలనుండి తొలగించి, దూరంగ డస్ట్ బిన్లలో వేయాలి.

- ➢ ఆర్క్ తో గాని గ్యాస్ తో గాని మెటల్ ను కట్ చేసినప్పుడు, వేడిగా ఉన్న ముక్కలను వెంటనే చల్లబరచి అక్కడినుండి తొలగించాలి. లేనియెడల, అది మంటలకు దారితీసే ప్రమాదముంది.

- ఖాళీ డ్రమ్ములు గాని, ఇతర Used Containers గాని కట్ చేసేటప్పుడు లేదా వెల్డింగ్ చేసేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలి. డీజలు గాని, ఇతర మండే స్వభావమున్న పదార్థాలు గలిగిన Container లను ఎట్టిపరిస్థితులలో నేరుగా కట్టింగ్/వెల్డింగ్ చేయరాదు. ఒకవేళ చేయవలసివస్తే, వాటిని పూర్తిగ శుభ్రపరచి పొడిగా ఉన్నప్పుడే చేయాలి.


- వెల్డింగ్/ కట్టింగ్ చేసేటప్పుడు ఆయిల్, గ్రీజులాంటి పదార్థాలు జాబ్ పై లేకుండ జాగ్రత్త వహించాలి.
- వెల్డింగ్ కేబుల్స్ మరియు గ్యాస్ పైపులపై sparks and molten metal పడకుండ జాగ్రత్త తీసుకోవాలి. చాలా డిపోలలో వీటికి రెగ్జిన్ తో కవరు కుట్టి వాడటము జరుగుతున్నది. ఇలా చేయడము మంచి పద్ధతి.

- వెల్డింగ్/కట్టింగ్ మధ్య విరామములో గాని, పని పూర్తయిన తరువాత గాని, వెల్డింగ్ holder కున్న electrode ముక్కలను తీసివేసి, హోల్డర్ ను సురక్షిత స్థానంలో ఉంచాలి మరియు వెల్డింగ్ మెషీన్ యొక్క Mains ను 'OFF' చేసివుంచాలి. అట్లుచేయనట్లయితే మెషిన్ 'ON' లో ఉండగా, అనుకోకుండ సమీపంలో గల మెటల్ వస్తువులతో contact జరిగి ప్రమాదము జరిగే ఆస్కారమున్నది.

- వెల్డరు పనిచేసే ప్రాంతంలో ఫ్లోర్ మీద కనీసం 10 మీటర్ల పరిధిలో మండే స్వభావమున్న వస్తువులు (such as paper clippings, wood shavings, or textile fibers) లేకుండ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ఫ్లోర్ పైన తేమ ఉన్నట్లయితే, ఎలక్ట్రికల్ షాక్ తగులకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- Acetylene మరియు oxygen ట్యాంకులను ఒక 'డోలీ' (dolly) పై గాని, స్టాండుకు గాని బిగువుగా ఉండేట్లు అమర్చుకోవాలి. Acetylene ట్యాంకును ఎల్లప్పుడు నిలువుగా (upright position) ఉండేట్లు చూసుకోవాలి.
- గ్యాస్ టార్చి తో పని చేయడము పూర్తికాగానే, Torch వాల్వులను పూర్తిగా మూసివేయాలి. ఎక్కువసేపు విరామమున్నట్లయితే, సిలెండర్ల రెగ్యులేటర్లను 'OFF' చేసివుంచాలి. పని ముగిసిన తర్వాత సాధ్యమైనంతవరకు పైపులను సిలెండర్లనుండి వేరుచేసి సురక్షిత ప్రదేశంలో ఉంచటము మంచి పద్ధతి. దీనివలన, ప్రమాదవశాత్తు, పైపులకు డ్యామెజీ జరుగకుండ నివారించవచ్చు.
- గ్యాస్ పైపులలో గాని, ఫిట్టింగులలో గాని, వాల్వులలోగాని లీకేజీని కనుగొనేందుకు ఎల్లప్పుడు సబ్బునీటిని మాత్రమే ఉపయోగించాలి.
- గ్యాస్ టార్చిని వెలిగించేందుకు, అగ్గిపుల్లను వాడరాదు. గ్యాస్ లైటర్ ద్వారానే వెలిగించాలి.
- సరైన fire extinguishing equipment such as buckets of sand or a dry chemical extinguisher of the ABC type ను ఎల్లప్పుడు అందుబాటులో ఉంచుకోవాలి.

## వెల్డింగ్/ కటింగ్ పనులకు ఉపయోగించవలసిన SAFETY EQUIPMENT :

- ఆర్క్ వెల్డింగ్ మరియు ఆర్క్ కట్టింగ్ పనులకు తప్పనిసరిగ Helmets or hand shields ను ఉపయోగించాలి.
- Gas welding మరియు gas cutting పనులకు Goggles లేదా ఇతర eye protection సాధనాలను విధిగా ఉపయోగించాలి.
- Welding or cutting operations ను పరిశీలించేటప్పుడు మరియు వెల్డ్ స్లాగ్ ను చిప్పింగ్ చేసేటప్పుడు కూడ సరైన eye protection ను కలిగి వుండాలి.




- వెల్డింగ్ పనులు పూర్తికాగానే, వేడిగా ఉన్న వస్తువులను ఇతరులకు తెలియజేసేందుకు తగు మార్కింగ్ తో Warning sign ను సూచించాలి.
- తేమ ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఆర్క్ వెల్డింగ్ చేయునప్పుడు Electric shock తగులకుండ తగిన ప్రొటెక్షన్ ను తీసుకోవాలి.

## Cutting or welding కు అనుమతించదగని పరిస్థితులు :

1. పేలుడుకు ఆస్కారమున్న ప్రదేశాలు (explosive atmospheres) - (mixtures of flammable gases, vapors, liquids, or dusts with air) ఉదాహరణకు,, పూర్తిగా ఖాళీ చేయని డీజలు ట్యాంకులు, మూసివుంచిన Containers, pressurized tanks మొదలైనవాటిపై Cutting or welding చేయడం నిషిద్ధం.
2. డీజలు, లూబ్రికెంట్లు, పెయింట్లు, తిన్నర్లు, కాయిర్, వల్కనైజింగ్ పదార్థాలు తదితర వస్తువులు నిలువ ఉంచిన ప్రదేశాలకు చేరువలో Cutting or welding చేయడం నిషిద్ధం.
3. Cutting or welding లో ప్రావీణ్యము లేని వ్యక్తులు ఈ పనులు ఎట్టి పరిస్థితులలో చేయరాదు


**కాంట్రాక్టు సిబ్బందికి వెల్డింగ్/కటింగ్ పనులు అప్పజెప్పేటప్పుడు తీసికొనవల్సిన జాగ్రత్తలు :**

1. అనుమతి లేకుండ, ప్రైవేటు కాంట్రాక్టు సిబ్బంది వెల్డింగ్/కట్టింగ్ పనులు చేయరాదు
2. కాంట్రాక్టరు చే నియమించబడ్డ సిబ్బందకి గ్యాస్ మరియు ఆర్క్ వెల్డింగ్ చేయడములో తగిన ప్రావీణ్యమున్నదీ లేనిదీ నిర్ధారించిన తదుపరే వారిని పనిచేయడానికి అనుమతించాలి.
3. వారికి పనిని అప్పగించేముందు, డిపో/వర్కుషాపు ఆవరణలో పాటించవలసిన భద్రతా నియమాలగురించి వారికి క్షుణ్ణంగా తెలియజేయాలి. వెల్డింగ్ పనులు చేయకూడని ప్రదేశాలు, తీసుకొనవలసిన జాగ్రత్తలు విశదీకరించాలి.
4. కాంట్రాక్టు సిబ్బంది చేస్తున్న పనులను, పాటించే పద్దతులను డిపో సూపర్వైజర్లు తరచూ గమనిస్తూ వారికి తగిన సూచనలివ్వాలి.
5. కాంట్రాక్టు సిబ్బంది వెల్డింగ్/కట్టింగ్ పనులచేసేటప్పుడు అవసరమైన భద్రతా ఉపకరణాలను విధిగా ధరించేటట్లుగా చూడాలి.

**A/C or D/C Electrical Short Circuit కారణంగా సంభవించే అగ్నిప్రమాదాల నివారణకు తీసికొనవల్సిన జాగ్రత్తలు :**

- డిపోలలో, వర్కు షాపుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే మరో ముఖ్య అంశం - ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్. **A/C** ఎలక్ట్రికల్ కు సంబంధించిన షార్ట్ సర్క్యూట్ ను నివారించేందుకు ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలి.
    - పరిసరాల్లో ఎక్కడా లూజ్ వైర్ల తో కనెక్షన్లు ఉండరాదు
    - ఎలక్ట్రికల్ కేబుల్స్ ను జాయింట్ చేసేటప్పుడు విధిగా మంచి ఇన్సులేషన్ టేపును ఉపయోగించాలి.
    - ఎర్త్ పిట్ లను తరచు పరిశీలించి, అవి సరైన కండిషన్ లో ఉండేట్లు చూడాలి
    - నిర్ధారిత లోడ్ కంటే ఎక్కువ లోడ్, పానెల్ పై పడకుండ చూడాలి
    - నిర్ధారించిన పరిమితికి మించిన ఫ్యూజ్ వైర్లను ఎట్టి పరిస్థితులలో వాడకూడదు
    - అన్ని సర్క్యూట్ బ్రేకర్లు, స్టార్టర్లు సరిగా పనిచేస్తున్నదీ లేనిదీ చెక్ చేసి, లోపమున్న వాటిని వెంటనే మార్చి వేయాలి.
- బస్సులలో ఉన్నటువంటి D/C Electrical సిస్టంలో లోపాలున్నట్లయితే అవి ఒక్కోసారి ఘోర అగ్ని ప్రమాదాలకు దారితీస్తాయి. ఇటువంటి ప్రమాదాల నివారణకు ఈ క్రింద సూచించిన జాగ్రత్తలను పాటించాలి.
    - వాహనంలో బ్యాటరీ కేబుల్స్ లను చాలా జాగ్రత్తగా అమర్చాలి. కేబుల్స్ వదులుగా వేలాడుతున్నట్లయితే అవి ఇతర విడిభాగాలతో రాపిడికి గురయ్యి అక్కడ Short Circuit ఏర్పడి మంటలు చెలరేగే ప్రమాదమున్నది.

- బ్యాటరీ కేబుల్స్ కు గల ‘లగ్స్’ (Lugs)ను బ్యాటరీ టెర్మినల్ తో టైట్ గా బిగించాలి.




- బ్యాటరీ టెర్మినల్ అరిగిపోయిన సందర్భములలో కేబుల్ లగ్స్ టైట్ గా ఉండేందుకు మేకులు, స్క్రూలు గ్యాప్ మధ్యలో ఉంచి బిగించడములాంటి పనులు ఎటువంటి పరిస్థితిలోనూ చేయరాదు.
- వాహనములో ఎలాంటి లూజ్ వైరింగ్ ఉండరాదు. వైర్లను జాయింట్ చేసేటప్పుడు తప్పనిసరిగ మంచి ఇన్సులేషన్ టేపునే వాడాలి.
- బ్యాటరీ బాక్సు లో బ్యాటరీలను కదలకుండ ఉండేట్లు అమర్చాలి. బ్యాటరీ బాక్సు పైన గట్టి కవరింగ్ ను ఏర్పాటు చేయాలి. బ్యాటరీ నూండి వెలువడే వేడి మరియు ఆవిర్లు (fumes) బయటకు సులువుగా వెళ్ళే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- బ్యాటరీ కేబుల్ ను సెల్ఫ్ స్టార్టరు వద్ద బిగించేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. కనెక్షన్ సరిగ్గా చేయనట్లయితే, అక్కడ స్పార్క్ రావడానికి ఎక్కువ ఆస్కారమున్నది.
- Tims Machine, Radio తదితర ఉపకరణాలకు Power ట్యాపింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగ Plug & Socket నే ఉపయోగించాలి. సేరుగ వైర్లను ప్లగ్ నందు ఉంచకూడదు.

## <u>అగ్నిమాపక పరికరాలు మరియు FIRE FIGHTING TECHINQUES</u> :

<u>వివిధ రకాల మంటల వర్గీకరణ</u> ;

<u>Class A</u>: కలప, పేపరు, గుడ్డ, రబ్బరు, జనుము మొదలైన carbonaceous materials వలన జనించే మంటలు ఈ కోవకు చెందినవి




<u>Class B</u>: డీజలు, పెట్రోలు, గ్రీజు, ఆయిల్ మొదలైన Flammable liquids ఈ తరగితికి చెందినవి




<u>Class C</u>: LPG, CNG, Acetylene తదితర మండే స్వభావమున్న వాయువులు మరియు Energized electrical పరికరాల ద్వారా ఏర్పడే మంటలు



సాధారణంగా ఉపయోగించే నాలుగు రకాల ప్రధాన అగ్నిమాపక పరికరాలు (fire extinguishers)



1) Water (W/Co2)
For 'A' Class



2) Mechanical Foam (AFFF)
For 'A' & 'B' Class



3) Carbon Dioxide (CO2)
For 'B' & 'C' Class



4) Dry Chemical (ABC)
For 'A', 'B' & 'C' Class




Dry Chemical (BC)
For 'B' & 'C' Class

<u>**అగ్నిమాపక పరికరాలను ఉపయోగించే పద్ధతులు (FIRE FIGHTING TECHINQUES)**</u> :

***PASS అనే ఆంగ్ల పదాన్ని గుర్తుంచుకున్నట్లయితే,*** **fire** extinguisher ను ఉపయోగించడము చాలా తేలిక.

- *Pull* (లాగటము)
- *Aim* (గురిపెట్టడము)
- *Squeeze* (నొక్కడము)
- *Sweep* (ఊడ్చడము)

1) Pull - మొదట safety clip యొక్క పిన్ ను బయటకు లాగాలి. తద్వారా పరికరాన్ని వాడటానికి వీలవుతుంది.




2) Aim – పరికరాన్ని మంట యొక్క base వైపు గురిపెట్టాలి అలా కాకుండ, జ్వాల పైభాగంలో గురిపెట్టినట్లయితే, మంటలనార్పే పదార్థము లోనికి వెళ్ళకుండ బయటనే ఉండిపోతుంది.  దీనివలన ప్రయోజనము ఉండదు.



3) Squeeze – పరికరము పై భాగములో ఉండే handle ను గట్టిగా నొక్కగనే, అందులోని ఒత్తిడితో ఉన్న అగ్నిమాపక పదార్థము బయటకు వస్తుంది.




4) Sweep - మంటలు పూర్తిగా ఆరిపోయేంతవరకు, ఒకపైపు నుండి ఇంకో వైపుకు ఊడ్చినట్లుగ అనాలి. మొదట extinguisherను కొంత safe దూరం లో ఉంచి, తర్వాత నెమ్మదిగ ముందుకు తీసికొనివెళ్ళాలి.. మంటలు ఆరిన తర్వాత మళ్ళీ చెలరేగేందుకు అవకాశమున్నందువలన ఆరిన మంటలను మరో సారి శ్రద్ధగా పరిశీలించాలి.




- అగ్ని చాలా ప్రమాదకరమైనది. మంటలను ఆర్పే సమయములో పరికరాన్ని వాడే వారికి గాని, ప్రక్కనున్న వారికి గాని ఎటువంటి హాని జరుగకుండ అప్రమత్తంగా ఉండాలి. మంటలను ఆర్పేముందు అవి ఏ రకమైన మంటలో తెలిసికొనడము చాలా అవసరము. కొన్ని సందర్భాలలో ABC fire extinguisher కు కూడ లొంగని పేలుడు పదార్థాలు, విష వాయులు మంటలలో నెలకొని ఉండే అవకాశముంది. ఇటువంటి మంటలను నిపుణులైన అగ్నిమాపక సిబ్బంది మాత్రమే ఆర్పగలరు.

- మంటలు చిన్నవిగా ఉన్నప్పుడే ఆర్పేందుకు ప్రయత్నించాలి. పరిస్థితి అదుపు తప్పి మంటలు పెద్దవిగా మారినప్పుడు, అగ్నిమాపక సిబ్బంది యొక్క ప్రమేయము తప్పని సరి.  మంటలు చాలా వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లయితే, వెంటనే పరిసరాలను ఖాళీ చేయించాలి.

- సరియైన అగ్నిమాపక సాధనాన్ని ఉపయోగించడము తెలియనట్లైతే, మంటలనార్పేందుకు ప్రయత్నించకపోవడము ఉత్తమము. కార్పెట్ నైలాను,  రబ్బరు ఫోమ్ లాంటి కొన్ని సింథటిక్ వస్తువులు కాలేటప్పుడు, కార్బన్ మోనాక్సైడు తో పాటు hydrogen cyanide మరియు ammonia లాంటి విషవాయువులు వెలువడే ప్రమాదముంది. వీటిని పీల్చడము చాలా హానికరము.

- మంటలనార్పే సందర్భములో గుర్తుంచుకొనవలసిన మరో ముఖ్య విషయము – మంటలనార్పే వారు పొరపాటున మంటలబారిన పడకుండ ఉండేందుకు వారికి వెనుక వైపున తప్పించుకునేందుకు తగిన ద్వారముండేలా జాగ్రత్త వహించాలి.



- వర్కుషాపులలో/ స్టోర్సులలో/ టైరు షాపులలో  పెద్ద యెత్తున flammable materials నిలువ వుంచిన ప్రదేశానికి  సమీపంలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే మంటనార్పేందుకు వీలుగ చాలినంత నీటిని నిలువ వుంచే తొట్లను ఏర్పాటు చేసుకోవాలి మరియు వాటిలో ఎల్లప్పుడు నీటిని నింపి ఉంచాలి.

వర్క్‌షాపు/ గ్యారేజీ ఆవరణలో పొగత్రాగడము పూర్తిగ నిషేధించడమైనది. నిబంధనలను ఉల్లంఘించే వారిపైన కఠిన చర్యలు తీసికొనవల్సినదిగా ఆదేశించడమైనది.

FIRE FIGHTING సామాగ్రిని ఉపయోగించడములో అవసరమైన మెళకువల గురించి డిపో/ వర్క్‌షాపుల్లో పని చేసే ప్రతి ఒక్క కార్మికుడు మరియు సూపర్వైజరు తగు శిక్షణ పొందేలా చూడవలసిన బాధ్యత ఆయా యూనిట్ ఆఫీసర్లు మరియు డిప్యూటి సి.యం.ఇ. లపైన ఉన్నది. అలాగే, డిపోలలో ఇతర యూనిట్లలో **FIRE FIGHTING సామాగ్రి సదా వర్కింగ్ కండిషన్లో ఉండేట్లు చూడవలసిన బాధ్యత ఆయా యూనిట్ ఆఫీసర్ల పైన ఉన్నది. ప్రతి Fire Extinguisher కు ఒక Inspection Chart తగిలించి అందులో ఎప్పుడెప్పుడు వాటిని తనిఖీ చేసినది, వాటి పని తీరు ఎలాఉన్నదీ రికార్డు చేయాలి.**

ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి ఫైర్ ఆఫీసర్ల సహకారముతో కనీసము సంవత్సరమునకొకసారి **ప్రతిడిపొలలో మరియు వర్క్‌షాపుల్లో** FIRE FIGHTING పై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమములను ఏర్పాటు చేయవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. రీజనల్ మేనేజర్లు మరియు జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఈ విషయములో తగు చొరవ తీసికొనవలసినదిగా ఆదేశించడమైనది.

భద్రతా పరంగా నిర్లక్ష్యము వహించే మేనేజర్ల పై కాని, సూపర్వైజర్లపై కాని, కార్మికులపై కాని తగు క్రమశిక్షణా చర్యలు తీసికొని, ఇటువంటి ప్రమాదాలు పునరావృతము కాకుండ చూడవలసినదిగ కోరడమైనది.

ఇన్స్ పెక్షన్ అధికారులు, డిపోలకు వెళ్ళినప్పుడు ఆయా డపోలలోని భద్రతకు సంబంధించిన అంశాలను కూలంకషంగా పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసికొనవల్సినదిగా ఆదేశించమైనది.

**వైస్ ఛైర్మన్ మరియు**
**మేనేజింగ్ డైరెక్టరు**

To
All Depot Managers.

Copy to: Director(Vig. & security), ED(O&MS), ED(A&P), FA, CAO & ED(T&C) for infmn.
Copy to: All Executive Director(Zones) for necessary action.
Copy to: All RMs for necessary action.
Copy to: CME(O), CE(IT), CPM, CM(HRD), CCOS, CA & Secry. to Corp. for infmn.
Copy to: Dy.CME(C&B), Dy.CME(IEU), Dy.CME(P),Dy.CAO(C&B)
Copy to: COS(C)I, COS(C)II, DyCME(C&B), Dy.CME(IED) & CSTO for information.
Copy to: All Dy.CMEs & Dy CTMs for necessary action.
Copy to: All WMs, COSs & Dy.CAOs for information & necessary action
Copy to: All Principals of ZSTCs, BTC, HPT & TA/HPT for information
Copy to: All Maintenance Incharges for necessary action.
Copy to: All AMEs(Tyres) for necessary action.
Copy to: Manual Section/Head Office for filing